మీ నాన్నకు ఇతరులు సాధించిన స్పోర్ట్స్ రికార్డులు మాత్రమే తెలిసేవి.
మీరు పేజీ తిప్పితే చాలు, లోతైన విశ్లేషణలు.





e-paper
click to download

## 'తాల్'కు కొత్త కార్యవర్గం

లండన్ తెలుగు సంఘం

లండన్: బ్రిటన్‌లో తెలుగువారి సంక్షేమం కోసం పాటుపడుతున్న లండన్ తెలుగు సంఘం (తాల్) నూతన కార్యవర్గం కొలువుతీరింది. 2011 సంవత్సరానికి బోర్డు ట్రస్టీలు, కార్యదర్శులను తాల్ సభ్యులు ఎన్నుకున్నారు. వీరి పదవుల్లో నాలుగు సంవత్సరాల పాటు కొనసాగుతారు. కొత్తగా ఎన్నికయిన ట్రస్టీలు, కార్యదర్శులు త్వరలోనే చైర్మన్, వైస్ చైర్మెన్‌లను ఎన్నుకుంటారు. అప్పటివరకు ప్రస్తుత చైర్మనే కొనసాగుతారని 'తాల్' ఒక ప్రకటనలో తెలిపింది. నూతనంగా ఎన్నికయిన ట్రస్టీలు, కార్యదర్శులు బాధ్యతలు చేపట్టారు.

శ్రీధర్ వనం, మహేష్‌కుమార్ చదలవాడ, సూర్య కందుకూరి, సంజయ్ భీరాజు, మల్లేష్ కోట ట్రస్టీలుగా ఎన్నికయ్యారు. శ్రీధర్ మాదిశెట్టి (ప్రజా సంబంధాలు, సమాచారం), రవికుమార్‌రెడ్డి మోచర్ల (నిధుల సేకరణ), వెంటక గిరిబాబు ధావల(సభ్యత్వం), ధర్మవతి నిష్టాల (మహిళ, శిశు, కుటుంబ సంక్షేమం), రాజ్ రెడ్డి మయకాల(సాంస్కృతిక, ఈవెంట్స్), ఆచరణ్‌రెడ్డి గుర్రం (యువజన, క్రీడలు), డాక్టర్ హరిప్రసాద్ కుటుంబాకం (పరిపాలన) కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.



(0) Comments so far

కామెంట్స్

Post Your Comments:

Submit

Home | News | Business | Sports | Cinema | Blogs | Gallery
About Us
Entire Contents © 2008 Sakshi
Contact Us